# కథావేదిక


మంచి కథల్ని మళ్లీ మళ్లీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

సినిమా థియేటర్ ముందు ఆగిన ఆటో లోంచి బాబిగాడిని తీసుకుని దిగింది సుభాషిణి.

వెనుకనే సుబ్బారావు కూడా దిగి ఆటోకి డబ్బులిచ్చి "సుబ్బూ" అంటూ ఆమెవైపు తిరిగి కొయ్యబారిపోయాడు.

## సుభాషిణి స్వభాషాభిమానం

-కొత్తపల్లి ఉదయబాబు



మండుటెండలో కూడా వెయ్యివోల్టుల బల్బులా వెలిగిపోతున్న సుభాషిణి ముఖం చూసాడు.

థియేటర్‌కు ఎదురుగా రోడ్డుకు అటువైపున వున్న ఆడిటోరియమ్‌కు బయట కట్టబడిన బేనరే అందుకు కారణం.

'స్వాగతం...సుస్వాగతం. సాహితీ బంధువులకు, స్వభాషాభిమానంగల ఆంధ్రులందరికీ, తెలుగు జాతి మనది సాహితీ సంస్థ స్వాగతం పలుకుతోంది'

చింపిరి జుట్టుకు ప్రతిరూపంలా ముఖం చేసుకుని బాబిగాడితో అటు నడుస్తున్న భార్యను ఎదురు ప్రశ్నించలేక అనసరించాడు సుబ్బారావు ఎత్తుగా ఉన్న ప్యాంటు జేబు తడుముకుని సంతృప్తిగా తలాడిస్తూ.

బాబిగాడు మాత్రం ఆగలేకపోయాడు.


"అమ్మా! చిరంజీవి అంకుల్ సినిమా అన్నావ్?"

వాడిని అమాంతం ఎత్తుకుని ముద్దు పెట్టుకుంటూ అంది "అంకుల్ అన కూడదని చెప్పానా? చిరంజీవి మామయ్య సినిమా రేపు కూడా వుంటుంది.



## డిమాండ్

'శివాజీ' తరువాత శ్రియకి తమిళ రంగంలో డిమాండ్ ఏర్పడిందంటున్నారు సినీ జనాలు. 'శివాజీ' సినిమాని అభిమానులతో పాటు చూడాలనే కోరికతో చెన్నయ్‌లోని ఓ థియేటర్‌కి వెళ్లిందిట. కానీ ఎంత ప్రయత్నించినా టిక్కెట్లు మాత్రం దొరకలేదట. శ్రియని గుర్తించిన థియేటర్ సిబ్బంది కూడా ఏమీ చేయలేకపోయారట. దాంతో ఆమె శివాజీ సినిమాని ముంబాయి వెళ్లినప్పుడు చూడాలని నిర్ణయించుకుందిట.




కానీ ఈ కార్యక్రమం ఈవేళ మాత్రమే వుంటుంది. రేపు తప్పకుండా నీకు మామయ్య సినిమా చూపిస్తాను" అంది.

ఆడిటోరియంలోకి వెళ్తున్న ఇద్దరు ముగ్గురు ఆమెను వింతగా చూసి గబగబా లోపలకు వెళ్లిపోయారు.

మరో రెండు నిముషాల్లో కూల్‌డ్రింక్‌లో స్ట్రాలా పర్సనాలిటీతో ఒకతను గబగబా వచ్చారు.

"రండి మేడమ్ రండి. మీరు మా కార్యక్రమానికి రావడం మా అదృష్టం. ప్లీజ్ వెల్‌కమ్" అంటూ రాజభటుడిలా ఆమెకు దారి చూపిస్తూ ముందు వరసలో సీట్లు చూపించాడు.

రెండువందలమందికి సరిపోయే విశాలమైన హాలులో ఓ వంద కుర్చీలు వేసారు.

పుచ్చుకాయల గింజల్లా అక్కడక్కడా కొందరు కూర్చుని ఉన్నారు.

"మీ పేరు?" సీట్లో కూర్చోబోతు అడిగింది సుభాషిణి అతన్ని.

"చిత్తం. చిట్టివడియం. మా అమ్మకు ఎంతకూ పిల్లలు కలగకపోతేనూ ఆ పేరు పెట్టుకుంటానని మొక్కుందిట...హి...హి...హి" అన్నాడు అనవసరంగా నవ్వుతూ.

"ఆవిడ ఇప్పుడు ఏం చేస్తున్నారు?"

"వంటలు చేస్తూ నన్నింతవాడిని చేసి ఈమధ్యనే పోయిందిలెండి" అన్నాడతను.

"మీరు మన భాషపట్ల అభిమానం నిజంగా ఉన్నవారేనా?" అడిగింది సుభాషిణి సూటిగా.

"వైనాట్! ఎందుకలా అడిగారు?" భుజాలెగరేస్తూ అడిగాడు చిట్టివడియం.

"నిజమైన భాషాభిమానంగలవాడు ఒక్క ఆంగ్లపదం కూడా ఉపయోగించకుండా మాట్లాడగలగాలి. నన్ను మేడమ్ అంటూ సంబోధించి ప్లీజ్ వెల్‌కమ్ అన్నారు. ఇదేనా మీ స్వభాషాభిమానం?" ఆమె కళ్లల్లో ఎర్రజీరలు తొంగి చూసాయి.

క్రమంగా ఆమె శ్వాస దీర్ఘంగా తీయసాగింది. ఆమెకు కోపం వస్తే, బిపి పెరిగితే అంతేమరి! అది తెలిసిన సుబ్బారావు వెంటనే తన బ్యాగ్‌లోంచి మజా కూల్‌డ్రింక్ తీసి "చల్లని పానీయం తీసుకో సుబ్బూ" అంటూ ఓపెన్‌చేసి ఇచ్చాడు.

అప్పటికి అది తాగి ఆమె శాంతించింది.

"ఓహ్... ఎంతటి ఉన్నత వ్యక్తిత్వం? మీతో మాట్లాడిన రెండు నిముషాలలోనే నాలో లోపాల్ని గుర్తించగలిగిన మీ మా సభకు రావడం నిజంగా మా సంస్థ చేసుకున్న పూర్వజన్మ పుణ్యం" అంటూ ఎవరో పిలవడంతో అటు పరుగెత్తాడు చిట్టివడియం.

"సంస్థకి పూర్వజన్మ ఏమిట్రా వెధవా" అనుకుని సుభాషిణి చూడకుండా తల బాదుకున్నాడు సుబ్బారావు.

సుభాషిణి కూర్చుంది.

ప్రక్కసీట్లో బాబిగాడు.

ఆ ప్రక్కసీట్లో సుబ్బారావు. మరో పదినిముషాల్లో ఏకంగా ఓ ఇద్దరు రావడంతో సభ ప్రారంభమైంది. అదృష్టంకొద్దీ మొదటి రెండు వరుసలు పూర్తిగా నిండాయి.

స్వాగత కార్యక్రమం పూర్తయ్యాక "ఈనాడు మా కార్యక్రమంలో ప్రధాన అంశం తెలుగు భాష-ఔన్నత్యం. దీనిపై ప్రసంగించేందుకు గుంటూరు నుంచి తెనాలి శ్రీనివాసుగారు, శ్రీకాకుళం నుంచి పార్వతీపురం పద్మావతి, చిత్తూరు జిల్లా నుంచి తిరుపతి వెంకటేశంగారు విచ్చేసారు. ముందుగా తెనాలి శ్రీనివాసుగారు తెలుగు భాష-ఔన్నత్యం ప్రసంగిస్తారు" అంటూ మైకు వారికి అందించాడు చిట్టివడియం.

"మన ఊళ్లో తెలుగు భాష ఔన్నత్యం గురించి మాట్లాడేవారే దొరకలేదా నాయనా నీకు? ఖర్మ...ఖర్మ..." అంటూ మరోసారి తల కొట్టుకున్నాడు సుబ్బారావు.

"సభా సరస్వతికి నమస్కారం" అంటూ ముందు వరుసలో కూర్చున్న సుభాషిణివైపు చూస్తూ లాల్చీపైన మెడ చుట్టూ చుట్టుకున్న శాలువాను సవరించుకోవడం చూసిన సుబ్బారావుకు కర్తవ్యం గుర్తుకువచ్చింది.

వెంటనే కుడి ప్యాంటులో పెట్టుకున్న కాగితాల దొంతరను బయటకు తీసి మెరుగువేగంతో ఒక్కొక్కటీ సభలో వున్న అందరికీ పంచిపెట్టి వచ్చి తన సీట్లో కూర్చున్నాడు.

భాషాభిమానంగల ప్రేక్షకులంతా ప్రసంగం వినడం మానేసి తమ చేతికి వచ్చిన కాగితంలో ఏముందో చదవసాగారు.

అందులో అలా వుంది.

"ప్రియమైన ప్రేక్షకులకు,

నా భార్య పేరు సుభాషిణి. ఆమెకు మాతృభాష అంటే పంచప్రాణాలు. ఆ అభిమానంతో ప్రతీ సాహిత్య కార్యక్రమానికి ఆమె హాజరవుతుంది. స్టేజీమీద వక్తలు మాట్లాడేటప్పుడు క్రమేపీ ఆమెలో ఆవేశం పాలపొంగులా పెరిగిపోతుంది.ఆ ఆవేశంలో దీర్ఘశ్వాసలు తీస్తుంది. ప్రసంగిస్తున్న వక్తలు ఎవరైనా ఆంగ్లపదాలు వాడితే ఆమె రాక్షసిలా మారుతుంది. అందుచేత ఆ ఆవేశాన్ని నియంత్రించేందుకు ఆమె తన వేళ్లన్నీ లెక్కపెట్టుకుంటుంది. అయినా తన ఆవేశం నియంత్రించుకోవడం వీలు కాకపోతే ప్రక్కనున్న వాళ్ల కాలివేళ్లు, చేతి వేళ్లు పట్టుకుంటుంది. అందుచేత దయచేసి ఆమెను ఎవరూ అపార్థం చేసుకోవద్దని మనవి.

ఇట్లు
సుభాషిణి భర్త"

ఇక్కడ ప్రేక్షకులంతా మెరుపుతీగలా ఉన్న సుభాషిణి వచ్చి తమను ఎప్పుడు తాకుతుందా అని ఎదురుచూపులు చూస్తుంటే అక్కడ తెనాలి శ్రీనివాసు తన ప్రసంగాన్ని సుభాషిణిని చూస్తూ కొనసాగిస్తూనే ఉన్నాడు.

"నేను తెలియక తప్పు చేసాను. నా బాబును ఇంగ్లీషు మీడియంలో జాయిన్ చేసాను. వాడి మాతృభాష తెలుగే. అయితే వాడికి తెలుగు అక్షరం ముక్కరాదు. నా పనులు మానుకుని వాడి'తెలుగు నేర్పుకునే పరిస్థితి. అందుకనే నా తప్పును సరిదిద్దుకుని మా పాపను తెలుగు మీడియంలో చేర్పించాను. తెలుగు భాష ఔన్నత్యం అంత గొప్పది అని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

మహాకవి శ్రీశ్రీ అన్నట్లు ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోయేకంటే మన ఆంధ్రదేశంలోని ప్రతీ తెలుగింటి ఆడబడుచు తన పిల్లలకు మాతృభాషపట్ల అభిరుచి కలిగించే కథలు, పాడుపు కథలు, పద్యాలు, గేయాలు, రామాయణ మహాభారత, భాగవతాదులను చిన్నప్పుడే వారికి తీరిక వేళల్లో నేర్పే ప్రయత్నం చేస్తే మన మాతృభాష తెలుగు మృతభాష కాదు. అమృత భాష అవుతుంది. సాక్షాత్తూ మెగాస్టార్ చిరంజీవిగారి సోదరి ఈ కార్యక్రమానికి వచ్చి నా ప్రసంగం వినడం నా అదృష్టం" అనగానే సుభాషిణి తన సీట్లోంచి లేచి హాలంతా పరికిస్తూ చిరంజీవిగారి చెల్లెలు ఎవరు వచ్చారా? అన్నట్లుగా చూస్తుండగానే చేతిలో పర్సు జారి క్రింద పడడంతో వంగి తీసుకుంది.

హాలులో ప్రేక్షకులంతా ఆమే చిరంజీవి చెల్లెలు అనుకుని తమకు ఆమె గౌరవంగా వందనం చేసిందని భావించి చప్పట్లు కొట్టారు. వారందరూ ఎందుకు కొట్టారో తెలియకపోయినా సుభాషిణి కూడా చప్పట్లు కొడుతూ కూర్చుంది.

అంతలో చిట్టివడియం చెవిలో తెనాలి శ్రీనివాసు ఏదో చెప్పాడు.

వెంటనే మైకు అందుకుని 'మేడమ్' అనబోయి ఆమెకు కోపం వస్తుందని గ్రహించి "అమ్మా! ఈ అంశంపై మీ స్పందన తెలియజేయమని సవినయంగా కోరుతున్నాను" అన్నాడు సుభాషిణిని ఉద్దేశించి.

అసలే శ్రీనివాసు ప్రసంగం విని ఉత్తేజితురాలైన సుభాషిణి క్షణం ఆలోచించకుండా స్టేజి ఎక్కి మైకు పుచ్చుకుంది.

"ప్రేక్షకులకు అభివాదములు. అయిదు నిముషాలపాటు ఒక్క ఆంగ్లపదము కూడా ఉపయోగించకుండా అనర్గళంగా తెలుగు మాట్లాడి ఎన్నోసార్లు బహుమతులు అందుకున్న సుభాషిణి మీముందు నిలబడి మాట్లాడుతోంది. శ్రీనివాసుగారు మాట్లాడుతూ తప్పు చేసాను అన్నారు. ఆయన తప్పేమీ చేయలేదు."

తెనాలి శ్రీనివాసు నోట మాట రాలేదు.

సాక్షాత్తూ చిరంజీవిగారి చెల్లెలి నోటివెంట తన పేరు ఉచ్చరించబడడంతో కళ్లు చెమర్చాయి.

ఆనందభాష్పాలు రాలుతుండగా ఆమె ఏం మాట్లాడుతోందో వినకుండానే


## ఎవరెస్టు క్లీనరు నాగోచి

కొన్నేళ్ళుగా ఎవరెస్టును ఎక్కటానికి వెళ్ళిన వాళ్ళు తిరుగు ప్రయాణంలో చెత్తనంతా అక్కడే పడేసి వస్తున్నారు. దాంతో హిమాలయాలు చెత్తకొండలు కాసాగాయి. కెన్ నాగోచీ అనే జపనీస్ పర్వతారోహకుడ్ని ఇది బాధించింది. 2000లో ఎవరెస్టు నుంచి తిరిగివస్తూ అందరిలా చేతులూపుకుంటూ రాకుండా కొంత చెత్తని తనవెంట వెనక్కి తెచ్చాడు. హిమాలయాల్ని పరిశుభ్ర పరచటానికి కొన్ని లక్షల డాలర్లని విరాళాలుగా సేకరించి కేవలం వాటి పరిశుభ్రత కోసమే మరో ఐదుసార్లు ఎవరెస్టు యాత్ర చేసాడు. ఇటీవల తిరిగి వచ్చేటప్పుడు 500 కిలోల చెత్తని వెనక్కి తెచ్చాడు. అతని ప్రయత్నాల వేడి నేపాల్ ప్రభుత్వాన్ని కుదిపింది. పర్వతారోహకులకి రూల్సు కఠినం చేసింది. వాళ్ళు సామాను పట్టుకొని వెళ్ళేటప్పుడు 4000 డాలర్లు డిపాజిట్టు చేయాలని చెత్తనంతా వెనక్కి తెస్తేకాని వాళ్ళకి రిఫండు ఇవ్వమని ఆంక్షలు విధించింది.

## ఉత్తరధృవం దగ్గర ఈత

లేవిన్ గార్డన్ అనే 37 ఏళ్ళ బ్రిటిష యాత్రికుడు ఉత్తర ధృవం దగ్గర -1.8 డిగ్రీల చన్నీళ్ళల్లో కేవలం అండర్‌వియర్‌తో ఈదటానికి నిర్ణయించాడట. ఇప్పటికే లేబ్‌లో గడ్డకట్టిన నీళ్ళక్రింద తన శరీర ఉష్ణోగ్రతని అంతటి చలికి తట్టుకునేలా సాధన చేస్తున్నాడట. అతని తోటి శాస్త్రజ్ఞులు అతనికి 'పోలార్ బియర్' అని నిక్‌నేమ్ పెట్టారుట!

-విమల



చప్పట్లు...చప్పట్లు..

అవి విన్న సుభాషిణి ఉత్సాహంగా కొనసాగించింది.

"వారు నిజమైన భాషాభిమానంగల ఆంధ్రుడు. అందుచేతనే తన పనులు మానుకుని తన కుమారునికి తెలుగును బోధిస్తున్నారాయన. ఆయన చెప్పినట్లుగా ఆంధ్రురాలైన ప్రతీ తెలుగింటి ఆడపడుచూ తన బిడ్డకు తానే మాతృభాషపట్ల అభిరుచిని కలిగించి నేర్పించిననాడు మన తెలుగు భాష ఔన్నత్యం మరింత ఇనుమడిస్తుందని నొక్కి వక్కాణిస్తూ ముగిస్తున్నాను. జై తెలుగు జాతి మనది, జై జై తెలుగు జాతి మనది"

***

సీన్ కట్ చేస్తే...

ఇప్పుడు సుభాషిణి బాబిగాడికి తెలుగును నూరిపోసే ప్రయత్నం చేస్తూ వంట ఇంట్లో కుస్తీ పడుతోంది.

కారణం బాబిగాడికి తిండి పిచ్చి. ఏదో ఒకటి తిండి లంచం ఇస్తేగానీ పొరపాటున కూడా పుస్తకం ముట్టడు. అందుకని చెగోడీల పిండి తడిపింది. దానిని శ్రద్ధగా అందంగా అక్షర మాలలోని అక్షరాలు ఆకారం వచ్చేలా మలుస్తున్నాడు సుబ్బారావు.

కష్టపడి వేయించినంతసేపు పట్టలేదు అ నుంచి బండిరా వరకు అన్నీ వచ్చేసాయి.

అమ్మ అని వేయించినవి వేయించినట్లుగా తినేసాడు బాబి. పైగా 'అమ్మా, అక్క, అత్త...అలాంటి పదాలు కూడా నేర్చేసుకుంటాను చేసి పెట్టవే" అని గారం చేసాడు.

"నా బాబే... నా బుల్లి నందమూరి తారక రామారావే... అలాగే నాన్నా! అలా చూస్తారేం కాస్త వేగంగా చేయండి" అంది భర్తను హుంకరిస్తూ.

"అ..ఆ..లు ఇప్పుడే మొదలుపెట్టావుకదరా. అప్పుడే రెండక్షరాల పదాలు ఎలా వచ్చేసాయిరా" అడిగాడు సుబ్బారావు.

"మా బళ్లో వాక్యాలు కూడా నేర్చేసుకున్నా నాన్నా. పైగా అ, ఆలు ఒక్కొక్క అక్షరమే. అక్క అంటే మూడు చెగోడీ ముక్కలు తినవచ్చు ఒక్కసారిగా. అందుకని..." అన్నాడు తండ్రి చెవిలో రహస్యంగా.

కొడుకు తెలివితేటలకు ముక్కుమీద కాలి బొటనవేలు వేసుకున్నాడు సుబ్బారావు.

"ఏమిట్రా వెర్రిచేష్టలు. మీరేమన్నా వటపత్రసాయి అనుకుంటున్నారా? ఇది అయిన వెంటనే హల్వా చేయాలి. తొందరగా కానివ్వండి" అంది సుభాషిణి.

"అదెందుకే" అడిగాడు సుబ్బారావు.

"హల్వా ముక్కలు కోసి అంకెలు నేర్పాలి నా కొడుక్కి. వాటిని తింటూ అంకెలు కూడా నేర్చేసుకుంటాడు నా బిడ్డ" అంది సుభాషిణి.

***


"అమ్మా! సరిగ్గా సమయానికి తీసుకొచ్చారు కాబట్టి సరిపోయింది. లేదంటే మీ బిడ్డ మీకు దక్కేవాడుకాదు" అన్న డాక్టర్ మాటలకు సుభాషిణి కొంగు నోట్లో కుక్కుకుంది.

"ఎలాగైనా నా బిడ్డను బ్రతికించండి డాక్టర్" అంది గుడ్లనీళ్లు కుక్కుకుంటూ.

"ప్రాణానికి ప్రమాదమేమీ లేదమ్మా. అయినా వాడి మాట మీరు వినడమేమిటమ్మా? మీ మాట వాడు వినాలిగానీ, వాడు తెలుగు చదువుకుంటానన్నాడని అర్థమైన గడ్డీ చేసి పెట్టారు. అజీర్తితో సెలైన్ పెట్టించుకునే స్థాయికి వచ్చాడు వాడు. మీ భాషాభిమానం చల్లగుండ. ఇకనైనా నా సలహా పాటించండి. వాడి పద్ధతే మీరూ పాటించండి. పెడితే చదువుతానంటాడు వాడు. నేను చెప్పినట్లు చదివితేనే తినడానికి పెడతా అనండి మీరు. రెండు పెడితే నాలుగు చదువుతా అంటాడు వాడు. నాలుగు చదివితే ఒకటి పెడతా అనండి మీరు. ఒక్కగానొక్క కొడుకని గారం చేస్తే పిల్లలు ఇలాగే తయారవుతారు. అవసరమైనప్పుడు దండించాలి. ప్రేమను పండించాలి. మీరేం చేసినా మీ బాబు ఉన్నతిని కోరేకదా చేసేది. అప్పుడే మీ బాబుతోపాటు మీ భాషాభిమానమూ బ్రతికేది" అని హృదయానికి సూటిగా హత్తుకునేలా చెప్పాడాయన.

***

ఇప్పుడు సుభాషిణి సాహిత్య కార్యక్రమాలకు వెళ్లడం మానుకుంది. హాల్లోనూ, థియేటర్స్‌లోనూ కాగితాలు పంచే బాధ సుబ్బారావుకు తప్పింది. ★



## మరో సంచలనం

'శివాజీ' చిత్రం విడుదల కాకుండానే ఎంత సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. అయితే సక్సెస్ రేట్ మాత్రం రికార్డు స్థాయిలో లేదన్నది వ్యాపారవర్గాల కథనం. కమల్ హాసన్ పది పాత్రలు పోషిస్తున్న 'దశావతారం' మరో సంచలనానికి నాంది పలుకబోతోందని సినీ జనాలు అప్పుడే హడావుడి పడుతున్నారు. ఈ సినిమా కూడా భారీ తారాగణంతో, భారీ బడ్జెట్‌తో నిర్మాణం పూర్తి చేసుకుంటోంది. అశిన్, మల్లికా షెరావత్ హీరోయిన్లుగా నటిస్తున్న 'దశావతారం' ఎలాంటి దుమారం రేపుతుందో వేచి చూడాల్సిందే?

